# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 246 పేజీలు - 6 ఆదివారం 28 జూలై 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు ప్రాధాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## ప్రత్యేక రాష్ట్రంలో పాలమూరుకు ఎక్కువ నష్టం జరిగింది: రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై27:** ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టం కంటే ప్రత్యేక రాష్ట్రంలో పాలమూరుకు ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పాలమూరు జిల్లా ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏం పాపం చేశారని అడిగారు. 2009లో పాలమూరులో పోటీ చేస్తే మహబూబ్‌నగర్ ప్రజలు భుజాన పెట్టుకొని గెలిపించారని గుర్తు చేశారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడారు. రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేసినా పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి సిగ్గులేకుండా ఎలా మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీ, కెసిఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా? అని రేవంత్ సవాల్ విసిరారు.ఇప్పుడు కూడా బిఆర్ఎస్ నాయకులు ప్రజల్ని మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతే జరిగిందని, గొర్రెల స్కామ్, బతుకమ్మ చీరల్లోనూ అవినీతే బయటపడిందని విమర్శలు గుప్పించారు. సూరత్ నుంచి నాసిరకం చీరలు తెచ్చి పంచారని, గొల్లకురుమల పేరుతో వందల కోట్లు కొల్లగొట్టారని, ఇలాంటి తప్పుడు లెక్కలు చెబితేనే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు గుండా సున్నా వచ్చిందని చురకలంటించారు. రంగారెడ్డి జిల్లాలో వేల కోట్ల భూములు బిఆర్ఎస్ ప్రభుత్వం అమ్మిందని, కట్టడాల లెక్కలు హరీష్ రావు చెబుతున్నారని, అమ్మిన లెక్కలు ఎందుకు చెప్పడం లేదని రేవంత్ అడిగారు.



## కరెంట్ కోతలపై శాసనసభలో భట్టికి హరీశ్‌రావు సవాల్..


● తోక ముడిచిన రేవంత్ సర్కార్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై27:** రాష్ట్రంలో కొనసాగుతున్న కరెంట్ కోతలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కడిగి పారేశారు. భట్టి విక్రమార్క, నేను ఇద్దరం కలిసి అసెంబ్లీ ముందట ఉన్న గన్‌పార్క్ వద్దకు వెళ్దాం.. బీఆర్ఎస్ పాలనలో కరెంట్ కోతలు లేకుండా మంచిగా ఉన్నదా? ఇప్పుడు మంచిగా ఉందా అని ప్రజలను అడుగుదాం.. దీని సిద్ధమా అని హరీశ్‌రావు శాసనసభలోనే సవాల్ విసిరారు. హరీశ్‌రావు సవాల్‌పై అధికారం పక్షం స్పందించకుండా రేవంత్ సర్కార్ తోక ముడిచింది. రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని

వివరాలు 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతలు ప్రారంభం..

● నండి మేడారంలో 4, 6వ మోటార్లు ఆన్



**తొలి అక్షరం/పెద్దపల్లి,జూలై27:** కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం వరకు మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు తరలిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని కేటీఆర్ చెప్పిన సంగతి తెలిసిందే. కాలంతో పోటీ పడుతూ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించిందని గుర్తుచేశారు. తెలంగాణలో మళ్లీ కరువు అనే మాట వినపడకూడదనే కేసీఆర్ ముందుచూపు, అఖండమైన సంకల్పబలం, దైవబలంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకున్నామని చెప్పారు. కాళేశ్వరం కామధేనువు, కల్పతరువు లాంటి ప్రాజెక్టు అని కొనియాడారు. వంద విభాగాలు ఉండే కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక చిన్న సంఘటన పట్టుకుని మేడిగడ్డలో జరిగిన దానిని భూతద్దంలో చూపించి మొత్తం ప్రాజెక్టును బద్నాం చేసి, రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూశారని మండిపడ్డారు. ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయని, అనవసరంగా రాజకీయ రచ్చ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం కలిసికట్టుగా పనిచేద్దామని కోరారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ చేశారా? అని అధికారులును అడిగితే రెగ్యులర్‌గా జరిగేవేనని, ఎలాంటి ఇబ్బందులు లేవని తమతో చెప్పారని కేటీఆర్ వివరించారు.

## రాష్ట్రాన్ని బిఆర్ఎస్ దివాలా



● గాడిలో పెడుతున్నాం.. కెసిఆర్ సభకు వొచ్చి ఉంటే సాక్ష్యాలతో సమాధానం చెప్పేవాళ్లం ● ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన ● అక్కడ రాహుల్ గాంధీని చూపించిన దానికంటే ఎక్కువగా ఇక్కడ మిమ్మల్ని చూపిస్తున్నాం

● ఎంఎల్ఏ హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు ధీటైన జవాబు

● బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై27:** గత పదేళ్ల బిఆర్ఎస్ సాలనలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్రశీతీ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను తాము ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. తాము రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని..బీఆర్ఎస్ నేతలకు అది కంటగింపుగా ఉందన్నారు. వారిలాగా తాము వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో శనివారం బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు..గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. ఈ సందర్భంగా ఒకవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మరోవైపు సీఎం, మంత్రులు మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది.బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా..విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పులను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ..శనివారం ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వొస్తారని భావించామని, ఆయన వొస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నామని..కానీ ఆయన సభకు రాలేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఎక్సైజ్‌పై హరీష్ రావు వ్యాఖ్యలకు భట్టి కౌంటర్ ఇస్తూ..గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారని, ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే వారి ఆలోచన అని దుయ్యబట్టారు.టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారని, తాము అలా కానివ్వమని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. తాను అసెంబ్లీలో మాట్లాడేటప్పుడు టీవీలో చూపించడం లేదని, హరీష్ రావు చేసిన తదితర ఆరోపణలకు స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. తాము లోక్ సభలో రాహుల్ గాంధీని చూపించిన దాని కంటే పదిరెట్లు

వివరాలు 2లో

## ఒలింపిక్స్‌లో దేశం గర్వించేలా మెడల్స్ తీసుకురండి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




2లో

## కేంద్ర బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రోకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు:కెటిఆర్



2లో

## తెలంగాణలోని 13 మంది డీఎస్పీలకు పదోన్నతులు




2లో

## శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద..

## శ్రీపాద ఎల్లంపల్లి, సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు....



తొలి అక్షరం/పెద్దపల్లి,జులై27: ఎగువన భారీ వర్షాలు కురవడంతో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు, పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 20.17 టిఎంసిలుండగా ప్రస్తుతం నీటి నిల్వ 16.91 టిఎంసిలుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 14,349 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 331 క్యూసెక్కులు ఉంది.సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.91 టిఎంసిలు ఉండగా నీటి సామర్థ్యం 14.06 టిఎంసిలుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1595, ఔట్‌ఫ్లో 391 క్యూసెక్కులుగా ఉంది.

## రాష్ట్రాన్ని బిఆర్ఎస్ దివాలా

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా ఇక్కడ చూపిస్తామన్నారు. రాహుల్ గాంధీ బాటలోనే తాము నడుస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులను టీవీలో చూపిస్తున్నామని చెప్పారు. సభలో తానను మాట్లాడనివ్వడం లేదని హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇస్తూ తాము ఎవరికీ భయపడమన్నారు. ఇప్పటికే హరీష్ రావు గంట మాట్లాడారరని, ఆయన సమయం మాట్లాడే సమయం అయిపోయిందని, సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని సూచించారు.

## ఒలింపిక్స్‌లో దేశం గర్వించేలా మెడల్స్ తీసుకురండి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,జులై27: పారిస్‌లో జరుగుతున్న 2024 ఒలింపిక్స్‌లో దేశం గర్వించేలా పథకాలు తీసుకురావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. 2024 ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న భారత క్రీడాకారుల బృందానికి శనివారం ఒక ప్రకటనలో ఆయన శుభాకాంక్షలు చెప్పారు.'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' నినాదంతో పారిస్ వేదికగా ఒలింపిక్స్ క్రీడల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు.. తమ స్వప్నాన్ని సాకారం చేసుకునే తుది అంకానికి చేరుకున్నారని పేర్కొన్నారు. 2023లో జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ 107 మెడల్స్ సాధించిందని ఆయన గుర్తుచేశారు.ఒలింపిక్ పథకాన్ని సాధించాలన్న లక్ష్యమే ఊపిరిగా పెట్టుకున్న క్రీడాకారుల స్వప్నానికి రూపమిచ్చేలా టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్(టీఓపీఎస్) పథకానికి కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేపట్టినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అలాగే భారతదేశ మిషన్ ఒలింపిక్స్ సెల్(ఎంఓసీ) అనే ఓ కమిటీని ఏర్పాటుచేశామన్నారు. ఇందులో మాజీ అథ్లెట్లు, కోచ్‌లు, పలు క్రీడా సంఘాలకు సంబంధించిన సమర్థులైన అధికారులను కేంద్రం నియమించిందని వివరించారు. వీటి ద్వారా క్రీడాకారులు పథకాలు సాధించేందుకు ఏమేం కావాలి, వాటిని ఎలా సమకూర్చాలనే దానిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.బ్యాడ్మింటన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్స్ మెడల్ సాధించిన పీవీ సింధు.. మూడోసారి ఒలింపిక్స్ పథకాన్ని సాధించేలా 12 మంది ప్రత్యేక నిపుణుల బృందం ఆమెకు సహకరిస్తోందన్నారు. ఇందులో భాగంగా.. జర్మనీ-ఫ్రెంచ్ సరిహద్దుల్లోని 'సార్ బ్రూకెన్' అనే చోట సింధుకు బూట్ క్యాంప్ ఏర్పాటుచేసి శిక్షణనిస్తున్నారని కిషన్ రెడ్డి వివరించారు. టేబుల్ టెన్నిస్ చాంపియన్ మానికా బాత్రా కోసం.. బాల్ బౌన్సింగ్, పేస్, స్పిన్ బాగా ఉండే చైనా నుంచి ఇంపోర్ట్ చేసుకున్న టేబుల్ టెన్నిస్ బల్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. హార్స్ రైడింగ్‌లో భాగమైన.. ఈక్వెస్ట్రేన్ పోటీలో పాల్గొనే అనుష్ అగర్వాల్ కోసం.. ఆయన గుర్రానికి అవసరమయ్యే ప్రత్యేక ఫీడ్ ను, బ్లాంకెట్లు, బూట్స్, సాడిల్స్ వంటివి సమకూర్చినట్లు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం భారతదేశపు తొలి నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని రూ.634.34 కోట్లతో మణిపూర్‌లో ఏర్పాటు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్, కోచింగ్, స్పోర్ట్స్ సైకాలజీ వంటి కీలకమైన అంశాలపై ఈ యూనివర్సిటీ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ఖేలో ఇండియా కేంద్రాలు, 30కి పైగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లు క్రీడాకారుల కోసం పనిచేస్తున్నాయన్నారు. దీంతోపాటుగా మనదేశపు ప్రాచీన క్రీడలైన మల్లకుంభ్, థాంగ్ టా, గట్కా, కల్పెట్ట వంటి క్రీడలను ప్రమోట్ చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. 'ఖేల్ మహాకుంబ్' వంటి వేదికల ద్వారా.. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిక్షిప్తంగా ఉన్న క్రీడాసామర్థ్యాన్ని వెలికితీసి వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఒలింపిక్స్ కు వెళ్లిన క్రీడాకారులు విజయంతో తిరిగిరావాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు.



# హైదరాబాద్‌కు నిధులు తీసుకరావడంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విఫలం: పొన్నం

తొలి అక్షరం/హైదరాబాద్,జులై27: భాగ్యనగరం అభివృద్ధికి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. హైదరాబాద్‌కు రూ.10 వేల కోట్లు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు పొన్నం ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో టూరిజం మంత్రిగా పని చేసిన కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఒక్క రూపాయి తీసుకురాలేదని, గతంలో స్మార్ట్ సిటీ వస్తే కరీంనగర్‌కు ఇచ్చారని, హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్ని నిధులు తీసుకవచ్చారో చెప్పాలని నిలదీశారు. హైదరాబాద్‌కు రూపాయి తీసుకురాలేని వాళ్లు కేంద్రమంత్రులుగా ఉండే అర్హత లేదని చురకలంటించారు. హైదరాబాద్‌కు నిధులు తీసుకరా వడంలో కేంద్రమంత్రులు కిషన్



రెడ్డి, బండి సంజయ్‌లు విఫలమ య్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు హైదరాబాద్ నగరాని కి స్మార్ట్ సిటీ నిధులు తీసుకరావాలని పొన్నం డిమాండ్ చేశారు. విభజన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని స్పష్టం చేశారు. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని వివరించారు. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు బిఆర్ఎస్ నేతలు వెళ్లారని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చి అల్టిమేటంకు ఎవరూ భయపడే ప్రసక్తే లేదన్నారు.రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పొన్నం హామీ ఇచ్చారు. గంగా ప్రక్షాళనకు మోడీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసిందని, కానీ మూసీ అభివృద్ధికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, అందుకే నిరసన తెలియజేయడం కోసమే నీతిఅయోగ్ సమావేశాన్ని బైకాట్ చేస్తున్నామని చెప్పారు. తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టకపోవడం వల్ల భారీ నష్టం జరిగిందని పొన్నం వివరించారు.

# కరెంట్ కోతలపై శాసనసభలో భట్టికి హరీశ్‌రావు సవాల్..

(మొదటి పేజీ తరువాయి)

పలు అంశాల పట్ల నిలదీశారు.ఏ ప్రభుత్వమైతే ఇతరులను ఎక్కువగా నిందిస్తుందో, ఆ ప్రభుత్వం తన అసమర్థతను, వైఫల్యాలను బయటపెట్టుకుంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి వ్యాఖ్యానించడానికి ఈ మాటలు సరిగ్గా సరిపోతాయి. బడ్జెట్ ప్రసంగమంతా బీఆర్ఎస్‌ను తిట్టిపోయడం కోసమే తయారు చేసినట్లుంది. రాజకీయ కరపత్రం లాగా ఉంది. బడ్జెట్ ప్రసంగానికి ఉండాల్సిన గంభీరత గానీ, దార్శనికత గానీ ఏమాత్రం లేదు. ఫార్ములేషన్ ఆఫ్ పాలసీ కన్నా, హ్యుమిలియేషన్ ఆఫ్ అపోజిషన్మీదనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. నేను సూటిగా ఒక మాట అడుగుతున్నా. ఎన్ని రోజులు మా పేరు చెప్పి బతుకుతరు. మీరు చేసింది ఏందో, చెయ్యబోయేదిఏందో గది చెప్పరాదు. 8 నెలలు గడుస్తున్నయి అధ్యక్షా. మన రాష్ట్రంలో దశ, దిశ లేని పాలన నడుస్తున్నది. ఈ రోజు వరకు ఒక్క పాలసీని సమగ్రంగా రూపొందించలేదు, ప్రజలకు వెల్లడించలేదు. ఎంతసేపు ఉత్త రాజకీయ రొద, కాయగొరుకుడు మాటలు. ఏమి లేని విస్తరాకుకుఎగురుడు ఎక్కువ అనే సామెత గుర్తుకువస్తుంది. విజన్లేదు, విషయం లేదు, ఇప్పటివరకు సాధించిన ఒక విజయం లేదు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

### ఇంత కన్ఫ్యూజనా? ఇంత కుట్రనా?

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్వీపింగ్ కామెంట్స్ చేయడంలో సిద్ధహస్తులని ఈ బడ్జెట్ నిరూపిస్తుంది. ఒకవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ళలో అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యం చెందింది అని రాశారు. మరోవైపు ఇదే బడ్జెట్‌లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3,47,229 అని పేర్కొన్నారు. ఇంత సెల్ఫ్ కాంట్రడిక్షనా? ఇంత కన్ఫ్యూజనా? ఇంత కుట్రనా? 2014 లో తలసరి ఆదాయంలో తెలంగాణ 11వ స్థానంలో ఉండేది. గోవా, సిక్కిం మినహా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపాం. తలసరి ఆదాయం ఇంత గొప్పగా మా పాలనలో పెరిగిందా? ఎనిమిది నెలల మీ పాలనలో పెరిగిందా? గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తరా భట్టి గారూ? అని హరీశ్‌రావు నిలదీశారు.

### చెయ్యి పార్టీ వాళ్లు చెవిలో పుష్పగుచ్చాలు పెడుతరని భట్టి ప్రసంగం విన్నంక అర్థమైంది

నాలుగున్నర లక్షలు లేని జీఎస్డీపీని పద్నాలుగున్నర లక్షల పైకి తీసకపోయింది బీఆర్ఎస్ పాలనా? మీ కాంగ్రెస్ పాలనా? 2014 లో దేశ జీడీపిలో తెలంగాణ కాంట్రిబ్యూషన్ 4.1 శాతం. పదేళ్లలో 5 శాతానికి పోయింది. ఇది పదేండ్ల మా శ్రమ ఫలితమా? ఎనిమిది నెలల మీ డ్రామా ఫలితమా? 2013-14లో కోటి 7లక్ష లున్న పంటల ఉత్పత్తిని, 4కోట్ల టన్నులకు తీసుకుపోయింది మా పరిపాలనా? మీ పరిపాలనా? మేము వ్యవసాయానికి ఏం చెయ్యకుండనే నాలుగు రెట్లు ఎక్కువ పంట పండిందా? చెయ్యి పార్టీ వాళ్లు చెవిలో పుష్పగుచ్చాలు పెడుతరని భట్టి ప్రసంగం విన్నంక అర్థమైంది. రెండేండ్ల వ్యవధిలో అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ ఇచ్చే స్థాయికి తీసుకుపోయామని హరీశ్‌రావు తెలిపారు.

### పది నిమిషాలల్ల మొత్తం ఖుల్లంఖుల్ల అయితది

ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తిప్పితిప్పికొడితే 7778 మెగావాట్లు. పురోభివృద్ధి లేదని మీరు చెప్పిన ఒకే ఒక్క దశాబ్దంలో తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 19,483 మెగవాట్లకు పెరిగింది. మీరు చేసినదానికి మూడింతలు చేసినం. ఈ మధ్య అదనంగా 1400 మెగావాట్లు ఎన్టీపీసీ నుంచి వచ్చింది. మీ ఇందిరమ్మ రాజ్యంలో తలసరి విద్యుత్ వినియోగం ఎంతుండేదో తెలుసా కేవలం 1196 యూనిట్లు. అనుకున్నంత పురోభివృద్ధి సాధించలేదని గౌరవ ఆర్థిక మంత్రి పేర్కొన్న బీఆర్ఎస్ పరిపాలనలో తలసరి విద్యుత్ వినియోగం 2349 యూనిట్లకు పెరిగింది. గిదంత కాదు భట్టి గారు. గింత చర్చ, ఇన్ని సాక్ష్యాలు కూడా అవసరం లేదు. ఈరోజు పరిస్థితి గురించే మాట్లాడుకుందాం. స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి టీ బ్రేక్ తీసుకొని మీరు, నేను ఇదే అసెంబ్లీ ముందట ఉన్న గన్ పార్క్ చౌరస్తల ఓ పది నిమిషాలు నిలవడి వచ్చి పోయెటోళ్లను అడుగుదాం. కరెంట్ సరఫరా బీఆర్ఎస్ పరిపాలనల మంచిగున్నదా? కాంగ్రెస్ పరిపాలనల మంచిగున్నదా అని? పది నిమిషాలల్ల మొత్తం ఖుల్లంఖుల్ల అయితది. మాట్లాడితే అర్థం పరమార్థం ఉండాలె కదా అధ్యక్షా. కరెంట్ గురించి రేవంత్ రెడ్డి అప్పుడు టిడిపి ఎమ్మెల్యేగా ఉండి ఏమన్నారు. తన తండ్రి చనిపోతే ఊళ్లో దహన సంస్కారాలు చేసిన తర్వాత కరెంట్ లేక నీళ్లు లేక నెత్తిమీద నీళ్లు చల్లుకున్నా అని నాడు రేవంత్ అన్నరు. అలా ఉంది నాటి కరెంట్ పరిస్థితి. సీఎం, మంత్రుల మీటింగ్ లకు పోలీసులతో పాటు, కరెంటు వాళ్లు జనరేటర్లు పెట్టుకొని రెడీగా ఉంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రోకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు:కెటిఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,జులై27:తెలంగాణపై ప్రధాని మోడీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారు. ఎన్నిసార్లు తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ చూపుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోడీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధిని నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

### బిజెపికి తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లు ఇచ్చినా అదే వివక్షా..?

కేంద్రంలో ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బిజెపికి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని, కానీ ఏం ప్రయోజనం అని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి మన రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపికి 8 సీట్లు ఇచ్చింది.. రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని అడిగారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ మెట్రోకు ఎన్నోసార్లు నిధులు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఇదే కేంద్రం హైదరాబాద్ మెట్రోను విస్మరిస్తూ మిగతా రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్టులకు మాత్రం భారీగా నిధులు కేటాయిస్తుందని లెక్కలతో సహా కెటిఆర్ వివరించారు. ఉతర్రప్రదేశ్ (4 ప్రాజెక్టులు)-రూ. 5,134.99 కోట్లు,మహారాష్ట్ర (3 ప్రాజెక్టులు) - రూ. 4,109 కో ట్లు, గుజరాత్ (3 ప్రాజెక్టులు)- రూ. 3,777.85 కోట్లు, ఢిల్లీ (2 ప్రాజెక్టులు) - రూ. 3,520.52 కోట్లు, కర్ణాటక-రూ. 1880.14 కోట్లు, మధ్యప్రదేశ్ (2 ప్రాజెక్టులు) - రూ. 1,638.02 కోట్లు, బీహార్ - రూ. 1,400.75 కోట్లు, తమిళనాడు-రూ. 713 కోట్లు, కేరళ (2 ప్రాజెక్టులు) - రూ. 146.74 కోట్లు, రాపిడ్ రైల్ ప్రాజెక్ట్ (ఢిల్లీ -ఘజియాబాద్)-రూ. 1,106.65 కోట్లు అని తెలిపా రు. గత పదేళ్లలో దేశంలోని 20 మెట్రో ప్రాజెక్టల కోసం మోడీ ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు భారీగానే నిధులు కేటాయించిందని, కానీ తెలంగాణకు మాత్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదన్నారు. హైదరాబాద్ మెట్రో విషయంలోఅన్యాయాన్ని మోడీకి వివరించి రాష్ట్ర బిజెపి ఎంపీలు నిధులు తేవాలని డిమాండ్ చేశారు.



## తెలంగాణలోని 13 మంది డీఎస్పీలకు పదోన్నతులు




తొలి అక్షరం/హైదరాబాద్, జులై27: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పనిచేస్తున్న డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు కల్పించా రు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీలుగా పనిచేస్తున్న కె శంకర్, డి. ఉపేంద్రా రెడ్డి, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేస్తున్న బి. ప్రతాప్‌కుమార్, ఎ.విశ్వప్రసాద్, ఏసీబీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న బి. శ్రీకృష్ణాగౌడ్, డి.కమలాకర్‌రెడ్డికి అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తూ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంబర్‌పేటలోని పీటీసీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర బాబు,పిచ్చయ్య, ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న జె. నర్సయ్య, నిజామాబాద్‌లోని సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న బి. కిషన్‌కు అడిషనల్ ఎస్పీలుగా ప్రమోషన్ కల్పించారు.హైదరాబాద్‌లోని టీజీపీఏలో ఉన్న ఎండీ. మాజిద్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డీఎస్పీగా పనిచేస్తున్న జి. బస్వారెడ్డి, సైబరాబాద్ సీఐ సెల్‌లో ఏసీపీ ఉన్న కె.పుల్లయ్యకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన అధికారులంతా 15 రోజుల్లో డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని రవిగుప్తా ఆదేశించారు.

## శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద..

తొలి అక్షరం/శ్రీశైలం,జులై27: శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 2,97,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,683 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 2,92,861క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 99,736 క్యూసెక్కుల నీరు శ్రీశైలంకు చేరుకుంది.శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా, ప్రస్తుతం 866.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 127.5950 టీఎంసీలు ఉన్నాయి. 53,795 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.





# ఘనంగా గుండాగాని వేణు జన్మదిన వేడుకలు


**తొలి అక్షరం/మరిపెడ,జూలై27:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో బిసి సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు పుట్టినరోజు ను పురస్కరించుకొని మరిపెడ మండలంలో బిసి సంక్షేమ సంఘం మండల యాత్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని శ్రీశ్రీ మాకుల వేంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యుల పేర్ల మీద పూజలు చేశారు.బిసి సంక్షేమ సంఘ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాము,అనంతరం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బీసి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి గుండాగాని వేణుకు శుభాకాంక్షలు తెలిపారు.డోర్నకల్ నియోజకవర్గం అధ్యక్షులు ముత్యం రాకేష్,బిసి సంక్షేమ సంఘ మండల కార్యదర్శి కోత్తకోండ భరత్,ఏదులపురం ప్రవీణ్,దేవాసాని సంతోష్, లింగమూర్తి,బాలకృష్ణ,వెంకట్ సాయి,నరేష్‌లు పాల్గొన్నారు.

# మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్డి బుచ్చిరెడ్డి



**తొలి అక్షరం/మరిపెడ,జూలై27:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మరిపెడ మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికి రెండు మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ వన మహోత్సవ వైజ్ఞాని ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరశెట్టి లక్ష్మీ నారాయణ,పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటిలిజెన్స్ ఏఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నరసింహారెడ్డి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై27:** పాలేరు నియోజకవర్గ ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ ఎ నరసింహారెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ ఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ...తన పరిధిలో వచ్చే ప్రతి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ ఏ ఎస్సై ను తోటి సిబ్బంది ప్రజా ప్రతినిధులు మీడియా మిత్రులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై27:** చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజిరెడ్డి (50) అనే రైతు విద్యుత్ షాక్ తో మృతి తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ మోటర్ నడవకపోవడంతో విద్యుత్ తీగలను సరి చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో కోనాపురంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# యువత రాజకీయాల్లో రాణించాలి యువతకి అవకాశాలు కల్పించాలి

**- జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన జరుపుల విజయ్ నాయక్ - జిల్లాలోని యువత మరియు మండలాల పార్టీ పెద్దలు మద్దతు ఇవ్వాలి**

**తొలి అక్షరం/మరిపెడ,జూలై27:** మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి మరిపెడ మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు జరుపుల విజయ్ నాయక్,ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్, సహకారాలతో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో విజయ్ నాయక్ మాట్లాడుతూ...మహబూబాబాద్ జిల్లాల్లోని నియోజవర్గ స్థాయి అన్ని మండలాల యూత్ నాయకులు,మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే మహబూబాబాద్ జిల్లాలోని నియోజకవర్గ స్థాయి అన్ని మండలాల్లోని మండల పార్టీ అధ్యక్షులు, చుట్టుపక్కల కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు అలాగే గ్రామ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను.నూతన అధ్యక్ష పదవులకు జిల్లా అధ్యక్షుల పదవులకు మండల అధ్యక్షులు పదవులకు టీపీసీసీ చర్యలు చేపట్టిన అందులో భాగంగా మహబూబాబాద్ అధ్యక్ష పదవికి విజయ్ నాయక్ జరుపుల ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశారు . ఈ ఆన్లైన్ ఓటింగ్ ఆగస్టు 5వ తేదిన నుండి సెప్టెంబర్ 5 వ తేది వరకు ఉంటుంది.కాబట్టి ప్రతి ఒక్క ఓటరు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుచున్నాను.మహబూబాబాద్ యూత్ అధ్యక్ష పదవికి నేను బారిలో నిలుస్తున్నానని మీ అందరి సహకారంతో మీ అందరి



అండదండలు ఉండాలని కోరుకుంటున్నాను.

# చట్టాలపై అవగాహన ఉండాలి

**- చట్టాలు ఎవరికి చుట్టాలు కాదు**

**- విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడితే క్రిమినల్ చర్యలు**

**- తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి,న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్ట సరిత**

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై27:** నేటి సమాజంలో ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జిమట్ట సరిత సూచించారు.శనివారం మహబూబాబాద్ జిల్లానెల్లికుదురు మండల సమైఖ్య న్యాయ సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో న్యాయ విజ్ఞాన సదస్సును ప్రభుత్వ జూనియర్ కళాశాల మండల మహిళా సమైక్య భవనంలో నిర్వహించారు.తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్ట సరిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందన్నారు.చట్టాలు ఎవరికి చుట్టాలు కాదు అని



విద్యార్థిని విద్యార్థులు చదువులపై శ్రద్ధ వహించాలన ర్యాగింగ్ వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

**ఆత్మరక్షణ విద్యాలను నేర్చుకోవాలి: ఎస్సై చిర్ర,రమేష్ బాబు**

అత్మ రక్షణవిద్యలను నేర్చుకోవాలని ఎస్ఐ చిర్ర రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు.సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటిపై అవగాహన కలిగి వుండాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని సోషల్ మీడియాలో అరాస్మెంట్ క్రైమ్ అయితే పోలీసులకు సి టీంకు అమ్మాయిలు సమాచారమందించాలని,




వివిధ గ్రామాల నుండి ఎవరిని గుడ్డిగానమ్మరాదని తమ వ్యక్తిగత విషయాలను సోషల్ మీడియాలో ఇతరులకు షేర్ చేయరాదని ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉందన్నారు.ఈ విషయాలపై విద్యార్థులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి.కవిరాజు,మండల సమైక్య అధ్యక్షురాలు కవిత, ఏబీఎన్ వరదయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రికై ఐదవ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు







**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, జూలై27:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పటల్ ఇక్కడే కొనసాగించాలని కోరుతూ పనులను ప్రారంభించాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్షలు ఈనెల 29వ తారీఖున జరిగే మహ ధర్నాకు తరలిరండి అఖిలపక్ష నాయకుల పిలుపు మండల కేంద్రంలో వంద పడకల హాస్పిటల్ ఇక్కడే కొనసాగించాలని పనులను ప్రారంభించాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ దీక్షలు ఉద్దేశించి టిడిపి ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొండ బాల కరుణాకర్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు తిమ్మిరి హనుమంతరావు సిపిఐ జిల్లా నాయకులు పగిళ్ల వీరభద్రం టిఆర్ఎస్ మండల నాయకుడు గంట కృష్ణ పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ...ఈనెల 29వ తారీఖున జరిగే మహాధరణకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీలకతీతంగా మహా ధర్నా కొచ్చి హాస్పటల్లో రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ ధర్నా సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేపట్టినట్టు వారు తెలిపారు.ఇప్పటికైనా మంత్రి స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఎంపి జిల్లా అధ్యక్షులు మట్టి సిపిఐ ఎంఎల్ ప్రజాబంధు మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు,కొమ్ము పుల్లయ్య,కొమ్ము పుల్లయ్య,నిరుషుల వెంకటేష్,బింగి రమేష్,గుండమల్ల ఉపేందర్,దొడ్ల లింగస్వామి పాల్గొన్నారు.దుర్గాప్రసాద్ కొలిచలం స్వామి గుగ్గిల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాణం షాప్ ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్

**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై27:** పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన గడ్డల సోమేల్లయ్య గర్ల మయూరి కిరణం షాపును ప్రారంభం చేయడం జరిగింది.మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండి హెూలీమియా,షరీఫ్,శాలివాహన సంఘం అధ్యక్షుడు పాలబిందెల సంపత్,ఉపాధ్యక్షుడు పగిడిపాల గోపాల్. కార్మిక సంఘం అధ్యక్షుడు కాసోజ్ నరసింహ, చరీ,పద్మశాలి సంఘం మండల ఉపాధ్యక్షుడు వేముల వెంకటాద్రి,సలిడెంది వేరేష్,కమ్మగాని సత్తయ్య,సంగని బుజ్జి రాములు,సాయి మల్లు,పగిడిపాల హరీష్,గాదె రాజు వెంకటేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన రాజేష్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై27:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ విభాగం ఎన్నికల నోటిఫికేషన్ ను జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేసింది.ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ అధ్యక్ష పదవికి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువజన నాయకులు పిడమర్తి రాజేష్ తమ నామినేషను ఆన్లైన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా పిడమర్తి రాజేష్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కు సోషల్ మీడియా వేదికగా ఎంతో కృషి చెయ్యడం జరిగిందిని,గత ప్రభుత్వం వైఫల్యాలు ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రజల ముందు ఉంచడం జరిగింది.నాడు పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి యొక్క కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు, హాత్ సే హాత్ తదితర కార్యక్రమాలలో లో పాల్గొని వాటిని విజయవంతం చేయడం జరిగింది.జరిగిన ఎమ్మెల్యే,ఎంపీ ఎలక్షన్స్ లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రచారం చేసి, గెలిపించడం కొరకు పనిచేయడం జరిగింది.నిరంతరం పార్టీ గెలుపు శ్రేయస్సు కొరకు పరిచేసిన నాకు ఈ ఎన్నికల్లో నా గెలుపు కొరకు సహకరించగలరు అని పార్టీ నాయకులకు యువజన కాంగ్రెస్ మిత్రులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఆగష్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరుగు ఆన్లైన్ వోటింగ్ లో మెంబర్షిప్ తీసుకోని నా గెలుపు కు సహకరించగలరని కోరుతున్నారు.

# అబ్దుల్ కలాం సేవలు సేవలు చిరస్మరణీయం

**- ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్.శ్రీనివాసరావు**

**- పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో ఘనంగా అబ్దుల్ కలాంకు నివాళులు**

**- దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం**




**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, జూలై27:** భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్.శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాస్త్రవేత్తగా భారత రక్షణ పరిశోధనా రంగంలో అంతరిక్ష పరిశోధనా రంగంలో కలాం చేసిన కృషిని దేశం ఎప్పటికీ విస్మరించబోదని,ఆయన సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు.తన రచనలతోనూ యువతలో దేశ సేవ పట్ల స్ఫూర్తి నింపిన మహనీయుడు కలాం అని గుర్తు చేశారు. రక్షణశాఖలో శాస్త్రవేత్తగా దేశానికి ఎంతో సేవచేశారని, 2002 నుండి 2007 వరకు భారత రాష్ట్రపతిగా పనిచేశారని కొనియాడారు.అనంతరం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావుకు శాలువా కప్పి సత్కరించారు.అనంతరం కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కళాశాల సిబ్బందితో కలిసి వన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి మొక్కలు నాటారు.కళాశాల అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు ఎన్ ఎస్ఎస్పి ఓ బి.రామయ్య,పి.నారాయణ రావు, కళాశాల అధ్యాపకులు,సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఫేమస్ బెకరీ షాపులో పరిమిత సమయం

**- సమయం ఐపోయినా ఫుడ్‌నీ విక్రయిస్తున్న షాపు యాజమాన్యం - ఇలాంటివి జిల్లాలో ఎన్నో జరుగుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదు**

**తొలి అక్షరం/మరిపెడ,జూలై27:** మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఫేమస్ బెకరీలో వాడకం సమయం ఐపోయినప్పటికి కేకులు,స్వీట్స్ విక్రయిస్తూ వినియోగదారుల జీవితాలతో ఆడుకుంటున్న ఫేమస్ స్వీట్స్ యాజమాన్యంపై తగిన రీతిలో చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్న వినియోగదారులు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎన్నో జరుగుతున్న చూసి చూడనట్టు వదిలేస్తున్న సంబంధిత అధికారులు.ఈ రోజు స్థానిక




ఫేమస్ బేకరీలో గుండగాని వెను పుట్టినరోజు సందర్భంగా ఫేమస్ బేఖరీలో ఒక బర్తడే కేకు కొంతమంది కేకును ఖరీదు చేయగా ఆ కేకు వినియోగం సమయం దాటిపోవడంతో ఆ కేకు తిన్న వ్యక్తి అస్థ వ్యస్థతకు గురికావడంతో ఖరీదు చేసిన వ్యక్తులు శాపుకు వెళ్లి ప్రశ్నించడంతో మేము చూడలేక పోయినాము ఐతే ఏంటి ఇలాంటివి మాములుగా జరుగుతావి ఈ విషయంలో మీరు ఏమి చేయలేరు సంబంధిత అధికారులు అందరు మా చేతిలో ఉన్నారు మీరేమి చేయలేరు వచ్చినదారిలో వెళ్ళిపొండి లేనిచో మాకు సహకరిస్తున్న అధికారులను పిలుస్తాము మీరు ఎవరైనా పర్వాలేదు మాకు అన్ని విధాల సహాయ సహకారాలు ఉన్నాయి కాబట్టి మేము ఏమి చేసిన నడుస్తది అస్సలు మీరెవరు మమ్మల్ని అడుగటానికి అంటూ స్థానిక విలేకర్లపై దురుసుగా మాట్లాడుతూ మాకు అధికారుల సహకారాలు ఉన్నాయి మీరేమి చేయలేరంటూ మాట్లాడటంతో చేసేదేమీ లేక వినియోగదారులు వెళ్ళిపోయారు.ఇలాంటి సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి పోయినా స్పందించక పోవడంతో వినియోగదారులు ఏమీ చేయాలో తెలియని పరిస్థితిలో వినియోగదారులు.ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి షాపును సీజ్ చేసి ప్రజా జీవితాలకు భరోసా కల్పించాలని కోరుకుంటున్న స్థానిక మండల ప్రజలు మా సొమ్ముతో మేము కట్టిన పన్నులతో జీతాలు తీసుకుంటున్న అధికారులు అవినీతికి కొమ్ము కాస్తుండడంతో పేదవారి జీవితం అగమ్యగోచరంగా మారిందని ప్రజలకు అండగా ఉండవలసిన అధికారులు లంచాలకు అలవాటుపడి ప్రజల జీవితాల్లో ఆవేదన మిగిలిస్తున్నారని వాపోతున్న ప్రజలు.

# విశాస తరంగిని వారి ఆధ్వర్యంలో ఎంవీ.కృష్ణా రావుకి పదవి విరమణ సన్మానం

**- స్టేజి డయాస్ కట్టించిన ఎంవీ.కృష్ణ రావు తెలుగు అధ్యాపకులు**

**తొలి అక్షరం/నర్సంపేట,జూలై27:** నర్సంపేట పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మేడతాటి వెంకట కృష్ణా రావు తెలుగు అధ్యాపకులకు పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం హెడ్ మాస్టర్ కొర్ర సారయ్య అధ్యాపక బృందం వికాస తరంగిని నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.వీరు పదవీ విరమణ సందర్భంగా పాఠశాలకు రూ.1,50,000 విలువ గల షెడ్డు నిర్మాణం జరిగింది.కళావేదిక డయాస్ ప్రారంభోత్సవం కూడా జరిగింది.ఎందుకు ఖర్చు వీరే స్వయంగా భరించి నిర్మాణం జరిపించినారు ఇది పాఠశాలకు చాలా ఉపయోగమని ప్రధానోపాధ్యాయులు కొర్ర సారయ్య ఉపాధ్యాయులు వీరి దాతృత్వానికి కొనియాడారు.వీరి వీరి సేవలు ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు కొనియాడారు. విద్యార్థిని,విద్యార్థులు బాధాతప్త హృదయంతో విరమణ కార్యక్రమం జరిపించారు.తోలుత అధ్యాపకులైన కృష్ణా రావు ని విద్యార్థులు వికాస తరంగిని మహిళలు పువ్వులతో సంగీతం చప్పుడు మేలాలతో ఉపాధ్యాయ బృందం మధ్య స్వాగత సుమాంజలులు కనువిందుగా ఆహ్వానం చేశారు. వికాస తరంగిని



శాఖ కన్వీనర్ శ్రీ డాక్టర్ ఉషా నందకిశోర్ సన్మానంతో పాటు విశిష్టమైనా గండకి నది లోని సాలాగ్రామ శ్రీ నరసింహ స్వామి మహా విష్ణువు అవతారన్ని బహుకరించారు.ఈ సందర్భంగా కార్యదర్శి రంగనాథ స్వామి మాట్లాడుతూ...తెలుగు ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేశే శ్రీ కృష్ణా రావు,అధ్యాపక గురువుర్యులుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యా బ్యాసాలు నేర్పిన ఆది గురువుగా అట్లాగే ఆధ్యాత్మిక సేవలో సుమారు 40 సంవత్సరాలు ఉపాధ్యావృత్తి లో ఉండి సమాజ సేవలో వికాస తరంగిని శాఖ కు అధ్యక్షులుగా ఉన్నారు.దయ్యార్ధ హృదయలు ఆత్మీయుడు,శ్రామికుడు దాతలుగా ఉత్తమ బిరుదులు తీసుకున్న సమాజములో అభిమానింపదగ్గ వ్యక్తి గా ఈరోజున పదవి విరమన



సందర్భంగా ఘనంగా దంపతులకు సన్మానం చేయడం జరిగింది.కార్యక్రమంలో విటి మహిళలు,సభ్యులు వారి వారి శాలువాతో సత్కరించారు.ఈ వేడుకలకు ఏఎస్ ఆర్ సేవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన. రాజశేఖర్ వారి బృందం సన్మానించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో తెలుగు లో అనర్గలంగా పద్యపాటలు చెప్పినారు, ఆధ్యాత్మిక నడవడికగా ఉండాలని చెట్లు నాటాడం వాటిని కాపాటడంలో కృషి చేశారు.చివరగా వచ్చిన ప్రతి ఒక్కరు సన్మానం చేసి ఆనంతరం సాపాటు కార్యక్రమంతో పూర్తి చేశారు.

# మొక్కలు నాటుదాం

**-పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం**
**-లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై27:**విరివిగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బొలికొండ శ్రీనివా సరావు అన్నారు.వన మహోత్సవంలో భాగంగా శనివారం తిరుమలాయపాలెంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.కొబ్బరి,పనస,కోరండ,బాదం తదితర మొక్కలను ఆసుపత్రి ఆవరణలోని ఖాళీ ప్రదేశాలలో నాటారు.పులిగుట్ట ప్రాంతంలోని ఖాళీగా ఉన్న ప్రదేశంలో విత్తన బంతులను విసిరారు. డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. మొక్కలు నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు కాపాడుకోవా లన్నారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్విపి రావు,దుర్గా మల్లేశ్వరరావు, విశ్వేశ్వరరావు, సోమేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ



**తొలి అక్షరం/గూడూరు,జూలై27:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గా గూడూరు మండల సినియార్ జర్నలిస్ట్ ప్రముఖ పత్రిక వార్త సత్యనారాయణ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు చిత్తనురి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి లు ప్రకటించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ....గూడూరు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టుగా ఐజెయు సీనియర్ సభ్యులుగా నన్ను గుర్తించి జిల్లా కార్యవర్గ లో అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు నాకు సహకరించిన మండలంలోని జర్నలిస్టు మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు.సంఘంలో చిత్తశుద్ధితో ఉంటూ జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ అనునిత్యం సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడమే అగస్త్య ఫౌండేషన్ ధ్యేయం





**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై27:**విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ ధ్యేయం అని ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్ వెల్లడించారు. మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సైన్స్ ఆక్టివిటీస్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కృత్యాదార పద్ధతులలో మెలుకువలు నేర్పినట్టు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటేష్,దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై27:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పంతం సురేందర్ ఎంపికైన సందర్భంగా తొర్రూర్ కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని, జర్నలిస్టు సంఘ నాయకులతో కలిసి ఆమెను శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పంతం సురేందర్ కు మిఠాయిని అందజేసి ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను అరికట్టుటకు, నిరంతరం నిజమైన వార్తలు రాస్తూ సమాజ మార్పుకు కృషి చేయాలన్నారు.ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమాజ శ్రేయస్సు కు దోహదపడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగ సురేందర్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు.ఇచ్చిన బాధ్యతను కర్తవ్యా దీక్షతో పనిచేసి సమాజంలో మంచి గుర్తింపును సాధించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు అసోసియేషన్ స్థానిక జర్నలిస్టు నాయకులు ధర్మారపు యాకయ్య, పస్తం సాంబ,మడి పెద్ది దిలీప్,బూరుగు శ్రీకాంత్,ఎండి బషీర్,గాదె కృష్ణ,కొండేం ఉమేష్,మనోహర స్వామి,శివ, మంగళపల్లి నాగరాజు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి పంచాయతీ కార్యదర్శి మృతి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) జూలై27:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం కేంద్రంలో కంఠాయపాలెం రోడ్డులోని వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందిన తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన దంతాలపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి పేర్ల వెంకటేష్ గా గుర్తింపు. విషయం తెలుసుకున్న పోలీసులు గజయితగాళ్ల, వర్ధన్నపేట ఫైర్ సిబ్బంది సహాయంతో బాడీని బావిలో నుండి బయటికి తీయించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.



# పేద వయోవృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై27:**గుంటూరు కొత్తపేటలోని శ్రీ హనుమాన్ ఆదర్శ సేవా సమితి కార్యాలయంలో పేద వయోవృద్ధులకు బియ్యము, నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది.విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి,సంఘ సేవకులు, సాహిత్యాభిమాని పలకలూరి శివరావు ముఖ్య అతిథిగా పాల్గొని నిత్యావసర వస్తువులు,బియ్యము పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దాతలు,స్వచ్ఛంద సంస్థలు వయోవృద్ధులకు, అనాధలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి.రమణ,ఎం.మురళీకృష్ణ, ఎం.లీలాకర్, పీవీ సుబ్రహ్మణ్యం,మాదాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై27:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా ఎలాంటి నిధులు కేటాయించకుండా అన్యాయం చేయడంతో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ తరపున 8 మంది ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడం సిగ్గుచేటు అన్నారు.మొదటినుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు.ప్రధాని మోడీ ఏపీ,బీహార్ సీఎంలకు భయపడి అధిక



నిధులు కేటాయించి తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. వ్యవసారంగానికి, విద్యారంగానికి, పరిశ్రమలకు, ఇతర వాటికి అధిక నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిన పార్లమెంట్ లో మాట్లాడని బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా ప్రభుదాస్,నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవీంద్ర చారి,అనుమాండ్ల నరేందర్ రెడ్డి, నకరికంటి కొమరయ్య,తూనం శ్రావణ్ కుమార్, నల్లపు రాజు,వర ప్రసాద్,పింగిలి ఉష, వెంకట సాయిలు, వెంకన్న యాదవ్,దొంగరి శంకర్,ముద్దసాని సురేష్, బూర్గుల ప్రశాంతి,వెన్నెం సోమిరెడ్డి, బిజ్జాల అనిల్, లక్ష్మణరావు,సురేందర్,మోకాటి వెంకన్న, మధు, శీలం హరిత, వెలుగు మహేశ్వరి,ఎనగందుల శ్రీనివాస్,అనిత,రాణి,సంపత్ గౌడ్,బానోత్ సాగర్, వీరన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై27:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ శనివారం తొర్రూర్ పట్టణంలో స్థానిక అన్నారం రోడ్డు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ఎలాంటి వివక్ష లేకుండా ఈ పదేళ్లలో పది లక్షల కోట్ల రూపాయలు ఇచ్చి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు మోడీ చిత్ర పటాన్ని దగ్ధం చేయడం సిగ్గు చేటని, భారత్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ విశ్వ గురువు స్థానంలో నిలిపి,నూట నలభై కోట్ల మంది ప్రజల మద్దతుతో ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడంతో ఓర్వలేని దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ నేతలు విష



ప్రచారం చేయడం జరుగుతుందని, ఎవరెన్ని కుట్రలు పన్నినా తెలంగాణ ప్రజలు బీజేపీ పట్ల, మోడీ నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారు అని తెలిపారు.రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజల దృష్టిని మరల్చేందుకు కుయుక్తులకు పాల్పడుతోంది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ లో పాలకుర్తి నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించి నయా పైసా కూడా ఇవ్వలేదు అని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ పాలకుర్తి శాసనస భ్యురాలు యశస్విని రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలతో కలిసి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ,బీజేవైఎం నాయకులు పల్లె కుమార్,రంగు రాములు,బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, గడల శేఖర్,గట్టు రాంబాబు,గట్ల భరత్, ఆర్.రాజకుమార్,కాగు నవీన్,జలగం రవి,గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్,నడిగడ్డ సందీప్, కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్,శ్రీనాథ్,ఎస్.రాజేంధర్,భాస్కరా చారి, సంతోష్,భాస్కర్ నాయక్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి పంప్ హౌస్ వద్ద విడుదలైన కాళేశ్వరం జలాలు

**- ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యేసుంకె రవి శంకర్**

**తొలి అక్షరం/రామడుగు, జులై 27:** రామడుగు మండలం లక్ష్మీపూర్ లోని గాయత్రి పంపు హౌస్ వద్ద విడుదలైన కాళేశ్వరం జలాలు ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలం చేయక వర్షాలు రాక రైతులు నార్లు ముదిరిపోయినటువంటి సందర్భంలో రైతులు హరిగోశపడుతున్నటువంటి రోజుల్లో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో కేటీఆర్ ఆధ్వర్యంలో ఎల్ఎండి అదేవిధంగా మేడిగడ్డ కన్నెపల్లి పంపు హౌస్ రిజర్వాయర్లు సందర్శించి రోజు 11 లక్షల క్యూసెక్కులు మేడిగడ్డ ద్వారా వృధాగా సముద్రంలో కలుస్తున్న కూడా కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం మరి ఇవాళ నీళ్లు ఇవ్వాలనేటువంటి సోయి లేనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి రైతులకు నీళ్లు అందించకపోగా బ్యారేజీలలో రిజర్వాయర్లు గోదావరి నిండుగా ఉన్నా కూడా ఇవాళ నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్ మీద కక్ష రైతుల మీద పగతో ఉన్నటువంటి సందర్భంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నిన్న అందరితో సుమారుగా రెండు రోజుల పర్యటన ఎల్ఎండి నుంచి ప్రారంభమై మేడిగడ్డ ప్రాజెక్టులు సందర్శించి ఆగస్టు రెండో తారీకు వరకు నీళ్లు విడుదల చేయకపోతే 50 వేల మందితో కేసీఆర్ కేటీఆర్ నేతృత్వంలోటిఆర్ఎస్ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు అందరితో కలిసి మరి ఆ పంపులను మేమే ఆన్ చేస్తామని ప్రెస్ మీట్ పెట్టి చెప్పినటువంటి సందర్భంలో వెంటనే మరి నీళ్లను గాయత్రి పంప్ ద్వారా రంగనాయక సాగర్ కొండపోచమ్మ మల్లన్న సాగర్ కు తరలించడానికి వాళ్ళ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని విడుదల చేసింది ఇది పూర్తిగా బీఆర్ఎస్ విజయంగా రైతుల విజయం గా భావిస్తఉన్నాం ఇప్పటికైనా చెప్పినటువంటి హామీలను రైతు భరోసా గాని రైతు భీమా గాని రైతు సంబంధించినటువంటి రుణమాఫీ గాని చేస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను రైతుల పట్ల వాళ్ల కొంత భావించే అవకాశం ఉంటది కనుక ఈనీళు విడుదలకావడంయావత తెలంగాణలోఉన్నటువంటి రైతాంగం



అంతా కూడా మరి ఇవాళ ఇది పూర్తిగా బీఆర్ఎస్ పార్టీ రైతుల విజయంగా భావిస్తావనం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఇప్పటికైనా నిజాన్ని గ్రహించి మీరు చేసినటువంటి సుదీర్ఘమైనటువంటి రెండు రోజుల పోరాట ఫలితంగా నీళ్లు విడుదల కావడం చాలా సంతోషకరం మరి ఉత్తంకుమార్ రెడ్డి నిన్న మాట్లాడుతూ ఎన్నో మళ్ళీ అబద్ధాలు మాట్లాడే ప్రయత్నం చేశారు ఇవాళ అసెంబ్లీలో కూడా మరి ఈ నీళ్ల విషయంలో ఇంకా మేడిగడ్డ కూలిపోతుంది గోదావరిలో కొట్టుకపోతుందని చెప్పి ఆనాడు మాట్లాడినటువంటి మాటలను ఈరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం నిజంగా దురదృష్టకరం మరి 94 వేల కోట్ల రూపాయలతో మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం అది అన్నారం సుందిల్లా కావచ్చు అదేవిధంగా మెడిగడ్డ కావచ్చు మీడ్ మానేరు కావచ్చు కొండపోచమ్మ వరకు మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ అన్ని ప్రాజెక్టులు కలిపితేనే మరి అది 94 వేల కోట్ల రూపాయలతో ఇంకా పనులు కూడా పూర్తిగా జరుగుతున్నటువంటి సందర్భం ఉంది దీన్ని లక్ష కోట్ల అవినీతి లక్ష కోట్ల అవినీతి అని అప్పుడు అన్ని కూడా తప్పుడు మాటలు మాట్లాడి అబద్ధపు మాటలు మాట్లాడి ప్రజల్ని మరి మోసం చేసి దగాచేసిమరిఅందలమెక్కినటువంటి కాంగ్రెస్ ఇప్పటికైనా నిజాలను చెప్పాలి మరి అంతేకాకుండా రైతు సంక్షేమ ధ్యేయంగా కేసీఆర్ పనిచేస్తే మరి 65 ఏళ్లు పాలించినటువంటి పాలకులు ఏనాడు కూడా తలాపున గోదారిని పెట్టుకొని ఒక చిన్న ప్రాజెక్టు కట్టక మరి ఎడారి లాంటి తెలంగాణను చేద్దామని ఒక ప్రాజెక్టు కూడా కట్టకపోవడం ఒక ఎస్సారెస్పీ తప్ప ఒక్క ప్రాజెక్టు కూడా తెలంగాణ లేకపోవడం ఇకనుంచి వలసలు ఆత్మహత్యలు ఆకలి చావులు తాగడానికి నీళ్లు లేక సాగు చేసుకుందామంటే చుక్క నీరు లేక ఆనాడు ఉన్నటువంటి పరిస్థితులు తెలంగాణ ఉద్యమమే నీళ్ల కోసం నిధుల కోసం నిరుద్యోగాలను వాళ్లకు అవకాశాలు కల్పించడం కోసమే మరి ఉద్యోగం సాగింది ఇవాళ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గాయత్రి ద్వారా మరి బహుళార్థక సాధక ప్రాజెక్టు మేడిగడ్డ సుందిళ్ల అన్నారం నుంచి 600 పైచిలుకు మీటర్ల ఎత్తుకు మరిఈనీళ్లనుతీసుకొచ్చినటువంటి అపర భగీరథుడు కేసీఆర్ అలాంటి ఒకఅద్భుతమైనటువంటి కాళేశ్వరం ప్రాజెక్టుని గొప్ప ప్రాజెక్టుని అవహేళన చేస్తూ మరి ఆనాడు కేసీఆర్ మూడున్నర సంవత్సరాలలో ఈ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే మరి ఈ కాంగ్రెస్ కాళేశ్వరం ప్రాజెక్టును అవహేళన చేసి అది నిర్ధకమైనటువంటి ప్రాజెక్టు మరి దాని ద్వారా ఒక ఎకరానికి కూడా నీళ్లు రావు అని ఇప్పటికీ అనేకమంది మంత్రులు మాట్లాడడం నిజంగా హాస్యాస్పదంగా భావిస్తావున్న మరి నిజంగా ఇది ఈ ప్రాజెక్టు అమెరికా లాంటి దేశాలలో అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడి పెద్ద ఎత్తున దీన్ని మరి అంత పెద్ద ప్రాజెక్టు ఈ ప్రాజెక్టును కట్టినటువంటి మహానుభావుడు కేసీఆర్ అభినందిస్తుంటే కళ్ళు మండినటువంటి కాంగ్రెస్ పార్టీ వాళ్లు కాంగ్రెస్ ను మరి ప్రజలందరూ కూడా గెలిపిస్తే ఒక్కమాట కూడా గొప్ప ప్రాజెక్టు అనకుండా అభినందించకుండా ఇవాళ ఇప్పుడు నీళ్లు బ్రహ్మాండంగా గాయత్రి పంపాల ద్వారా అనేక ప్రాజెక్టులకు నీళ్లు ఈరోజు ప్రారంభమైనవి ఇదే పారదర్శకం కొట్టుకపోతున్న మేడిగడ్డ ఇప్పుడు ఎక్కడ ఉంది అన్న మేడిగడ్డ ఇవాళ దాదాపుగా 11 లక్షల క్యూసెక్కుల నీళ్లతో సముద్రం పాలవుతుంది ఇప్పటికైనామరిస్పందించినందుకు కాంగ్రెస్ వాళ్లకు మరి ప్రత్యేకంగా మా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీసర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీసర సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్ష్మణ్‌కి శుభాకాంక్షలు తెల్పిన నాగపల్లి శ్రీనివాస్

**తొలి అక్షరం/మేడ్చల్ - మల్కాజ్గిరి,జులై 27:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని కీసర మండల సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఎస్ఐ లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యమకారుడు బి అర్ ఎస్ సీనియర్ నాయకులు శ్రీ నాగయ్య పల్లి శ్రీనివాస్ మాట్లాడుతు మా అహమ్మద్గూడ మరియు రాజీవ్ గృహ కల్ప కాలనీ కి మీ ఆధ్వర్యంలో పూర్తి రక్షణ ఇవ్వాలని కోరుచున్నాము, ఈ ప్రాంతంలో మత్తు పదార్థాలు లాంటివి వాడుతున్నారు,ఇంక చిన్న చిన్న పిల్లలు కూడ అదే దారిలో పోయే అవకాశం ఉన్నది అని కాలనీ వాసులు ఆందోళన లో ఉన్నారు, రాత్రి పూట ఇంటికి వచ్చే



సమయానికి కాలనీలో గుంపులు గుంపులు గా ఉంటు తారస పడుతున్నారు, వారు కాలనీ వార లేక బయటి వార గుర్తించ లేక పోతున్నారు, దయచేసి మా కాలనీ మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని అలాగే 28 తారీకు మా అర్ జి కె కాలనిలో బోనాల పండుగ జరుగుతుంది ప్రజలు రద్దిగా ఉంటారు దయచేసి పజలకు భరోసా ఇవ్వండి అని కోరామని అన్నారు,ఈ కార్యక్రమం లో రాజీవ్ గృహ కల్ప కాలనీ ఎల్లమ్మ గుడి చైర్మన్ ఉపేందర్ గౌడ్ , రెండవ వార్డ్ బి అర్ ఎస్ అధ్యక్షులు కన్నయ్య , మజీద్ అధ్యక్షులు శ్రీ ఎం డి, మజీద్ మరియు నాగయ్య శ్రీనివాస్ అభిమానులు ఎస్ఐ గారిని కలసిన వారిలో ఉన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన విద్యాధికారి అంబటి వేణు కుమార్



**తొలి అక్షరం/రామడుగు, జూలై 27:** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ గోపాల్ రావు పేట పాఠశాలలో ఉసిరి వేప, గన్నేరు మొదలగు మొక్కలు నాటారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శైలజ, విద్యాధికారి అంబటి వేణు కుమార్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ దేవేందర్ రెడ్డి జలపతి రెడ్డి రెడ్డి సమ్మయ్య హనుమాన్లు మంజుశ్రీ వీరు పాల్, అస్గర్ అలీ, పాల్గొన్నారు.

## బోనాల పండగకి పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

**● రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్**



**తొలి అక్షరం/మల్కాజ్గిరి ప్రతినిధి, జూలై 27:** బోనాల పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రజల సహకారంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాలలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక వేడుకల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రముఖ దేవాలయ ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. కల్లోలాలు రెచ్చగొట్టే పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సోమవారం నుండి వారాంతపు అంగడి సంత ప్రారంభం

**- గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో జవహర్ రెడ్డి**

**తొలి అక్షరం/ములుగు జిల్లా, జూలై 27:** మండలం చల్వాయి గ్రామంలో ప్రతి సోమవారం నుండి రెవెన్యూ గెస్ట్ హౌజ్ ప్రాంగణంలో అంగడి ప్రారంభించుట కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పంచాయితీ కార్యదర్శి భారతి తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల కోరిక మేరకు సామాన్య ప్రజలకు అందు బాటులో వుండే విధంగా తాజా కూరగాయలు పండ్లు వ్యాపారస్తులు సరసమైన ధరలకు అనుగుణంగా ఇక్కడ సంత ఏర్పాటు చేసినట్లు తెలిపారు త్వరలో వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా షెడ్లు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ భారతి సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.





# రంభ, ఊర్వశి, మేనకలను కలగలిపిన అనుపమ అందం.!

మలయాళంలో వచ్చిన ప్రేమమ్ తో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది క్రేజీ బ్యూటీ అనుపమపరమేశ్వరన్. అఆ తో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది అనుపమ.తొలి తోనే తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేసింది అనుపమ పరమేశ్వరన్. ఆతర్వాత వరుస లతో దూసుకుపాయింది ఈ చిన్నది.బ్యాక్ టు బ్యాక్ యంగ్ హీరోల ల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ లు చేసింది.ప్రస్తుతం యంగ్ హీరోల హాట్ ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇప్పుడు ఈ చిన్నది బ్యాక్ టు బ్యాక్ లతో బిజీగా గడిపేస్తోంది.రీసెంట్ గా గ్లామర్ గేట్లు ఎత్తేసింది అనుపమ పరమేశ్వరన్. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులకు మంచి కిక్ ఇస్తున్నాయి.అమ్మడి ఫోటోలకు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉంది. అనుపమ షేర్ చేసే ఫోటోలకు సోషల్ మీడియాలో నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.అయితే కొంతమంది మాత్రం హద్దు దాటి కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా అనుపమ పరమేశ్వరన్ కొన్ని ఫోటోలను షేర్ చేసింది.

# అతనితో కీర్తి సురేశ్ పెళ్లి.. ఫుల్ క్లారిటీ ఇచ్చేసిందిగా..



తారలపై పెళ్లి రూమర్లు రావడం ఇప్పుడు పరిపాటిగా మారిపోయింది. చాలా మంది వీటిని లైట్ తీసుకుంటారు. అయితే పదే పదే ఇలాంటి రూమర్లు వస్తే మాత్రం రియాక్ట్ అవ్వక తప్పడం లేదు.ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ కీర్తి సురేశ్ ది ప్రస్తుతం అలాంటి పరిస్థితనే ఎదుర్కొంటోంది.తారలపై పెళ్లి రూమర్లు రావడం ఇప్పుడు పరిపాటిగా మారిపోయింది. చాలా మంది వీటిని లైట్ తీసుకుంటారు. అయితే పదే పదే ఇలాంటి రూమర్లు వస్తే మాత్రం రియాక్ట్ అవ్వక తప్పడం లేదు. ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ కీర్తి సురేశ్ ది ప్రస్తుతం అలాంటి పరిస్థితనే ఎదుర్కొంటోంది.తెలుగు, తమిళంతో పాటు ఇప్పుడు బాలీవుడ్ పై కూడా ఫుల్ ఫోకస్ పెట్టింది కీర్తి సురేశ్. హిందీలో లు చేస్తూ అక్కడే బిజీ బిజీగా ఉంటోంది.కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం రఘు తాత. డైరెక్టర్ సుమన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీని ప్రతిష్ఠాత్మక హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ నిర్మించింది.ల సంగతి పక్కన పెడితే.. ఈ మధ్యన కీర్తి సురేశ్ పెళ్లి పలు సార్లు తెరమీదకు వస్తున్నాయి. తన చిన్ననాటి స్నేహితుడితో పెళ్లిపీటలెక్కనుందని లేటెస్ట్ రూమర్.తాజాగా వీటిపై స్పందించిన కీర్తి సురేశ్.. 'నాపై వచ్చే రూమర్స్ పై ప్రతిసారి క్లారిటీ ఇస్తుంటే అదే నిజమనుకుంటారు. అందుకే వాటిపై నేను రియాక్ట్ కాను. కేవలం నా ల ఎంపిక.. నటనపై విమర్శలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తాను' అని చెప్పుకొచ్చింది.'ఇక నా వ్యక్తిగత జీవితం.. ఫ్యామిలీ గురించి ఎవరైనా కామెంట్స్ చేసినా అస్సలు పట్టించుకోను.. వాళ్ల వ్యక్తిగత కారణాలతో చేసే కామెంట్స్ సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు' అంటూ తన పెళ్లి వార్తలను కొట్టిపారేసింది కీర్తి సురేశ్.

# ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సోనాక్షి సిన్హాకు చేదు అనుభవం



ముంబై ఎయిర్‌పోర్ట్‌లో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. విమానాశ్రయం లోపలికి వెళ్తుండగా ఆమెను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.డ్రస్‌కు తగ్గట్టుగా ఆమె మ్యాచింగ్ బ్లాక్ గ్లాసెస్ ధరించింది. ఆమెను గుర్తుపట్టలేకపోయారు. దీంతో బ్లాక్ గ్లాసెస్ తీయించిన తర్వాతనే లోపలికి పంపించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.సోనాక్షి సిన్హా ఇటీవలే జహీర్ ఇక్బాల్‌ను సివిల్ కోర్టులో తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహం చేసుకుంది. అనంతరం ముంబైలోని బాస్టిన్‌లో గ్రాండ్ రిసెప్షన్ జరిగింది. అయితే ఆమె ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలోకి సోనాక్షి సిన్హా వెళ్తోంది. అయితే సాధారణ ప్రయాణికుల మాదిరిగానే భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. సోనాక్షి వంతు వచ్చినప్పుడు ప్రొటోకాల్ ప్రకారం ఆమెను ఐడీ కార్డు చూపించమని అడిగారు. అనంతరం ఆమె కళ్లద్దాలు తీయమని అడిగారు. దీంతో ఆమె చిరునవ్వుతో సన్ గ్లాసెస్ తీసింది. వెంటనే ఆమెను గుర్తుపట్టి లోపలికి పంపించారు. ఆమె బ్లాక్ బ్లేజర్, బ్లూ జీన్స్, మ్యాచింగ్ బ్యాగ్, బ్లాక్ గ్లాసెస్ ధరించింది.ప్రస్తుతం ఇందుకు సంభందించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే భద్రతా సిబ్బందిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా తనిఖీ చేయడం శెభాష్ అంటూ కొనియాడుతున్నారు. ఇదిలా ఉంటే శుక్రవారమే సోనాక్షి బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా ఇన్‌స్టాగామ్‌లో పంచుకుంది.

# హే పాయల్ పాపా నువ్ కూడా ఇలా జాకెట్ లేకుండా ఫోజులిస్తే ఎలా?

అదేంటి పాయల్ పాప ఇప్పుడు గ్లామర్ ఒలకబోయడం ఏమిటి? అందులో వింత ఏముంది? అనుకుంటున్నారా.మీరు అనుకునే పాయల్ వేరు ఇప్పుడు మనం చూస్తే పాయల్ వేరు. పాయల్ రాధాకృష్ణ కన్నడ సినీ పరిశ్రమలో నటిగా సినీ రంగ ప్రవేశం చేసింది.2019లో భిన్న అనే సినిమాతో హీరోయిన్గా మారిన ఆమె ఆ తర్వాత సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్ లో సినిమాలు చేయడం మొదలుపెట్టింది. నిజానికి నటిగా మారే కంటే ముందే ఆమె అమెజాన్, సఫోల, ముస్లిం మ్యాట్రిమోనీ, బీమా బ్రదర్స్, రెక్సోనా వంటి సంస్థలకు యాడ్స్ చేసింది.అంతేకాక తెలుగులో అలా నిన్ను చేరి, ప్రసన్న వదనం లాంటి సినిమాల్లో కూడా కనిపించింది. అయితే హోమ్లీ లుక్ లో కనిపిస్తూ ఉండే ఈ భామ సడన్గా ఒక్కసారిగా ఒక హాట్ ఫొటో షూట్ చేసింది.రెడ్ కలర్ బ్రా టైప్ టాప్ తో సెగలు రేపే విధంగా ఒకపక్క క్లీవేజ్ షో చేస్తూ కనిపించింది. మరొక పక్క డెనిమ్ జీన్స్ ధరించి కుర్రాళ్లకు హార్ట్ ట్రీట్ ఇచ్చేస్తుంది. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా చూసేయండి.





# ప్రభుత్వ నిర్ణయం చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం: ఫిలిం ఛాంబర్

**బెంగళూరు:** సినిమా టికెట్లు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్ ఫీజుపై 2శాతం పన్ను విధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ అభ్యంతరం వ్యక్తం చేసింది.ఇప్పటికే అనేక సవాళ్లు ఎదుర్కొంటున్న చిత్ర పరిశ్రమకు ఇది అశనిపాతమని అధ్యక్షుడు ఎన్.ఎం సురేశ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 637 థియేటర్లు ఉండగా వాటిలో దాదాపు 130 మూసివేతకు దగ్గరగా ఉన్నాయన్నారు. థియేటర్‌కు వచ్చి సినిమా చూసే ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం చిత్ర పరిశ్రమకు మరిన్ని సవాళ్లను తీసుకొస్తుందని అన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి మరోసారి చర్చిస్తామని ఎన్.ఎం. సురేశ్ తెలిపారు.జులై 23న ఇందుకు సంబంధించిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కౌన్సిల్ కూడా ఈ బిల్లుకు పచ్చజెండా ఊపింది. ఒకసారి గవర్నర్ ఆమోద ముద్రకు వెళితే చట్టం అయిపోయినట్లే. ఈ నేపథ్యంలో ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు సురేశ్ మాట్లాడారు. 'ఇప్పటికే పన్ను తగ్గించే విషయమై పునరాలోచించమని సీఎం సిద్ధరామయ్యకు విన్నవించాం. ముఖ్యంగా కన్నడ చిత్రాల విషయంలోనైనా సహకరించమని కోరాం. ఇంటికి వచ్చిన కలిసేందుకు సీఎం అనుమతి ఇచ్చారు. పన్ను విషయంతో పాటు, థియేటర్‌ల సమస్యలు, కన్నడ చిత్రాలకు రాయితీలు ఇలా అనేక విషయాలు చర్చిస్తాం' అని అన్నారు.

# క్యూట్ నెస్ ఓవర్ లోడెడ్.. ఈ క్యూటీపై అందాలకి పడని హృదయం ఉంటుందా.!



తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడిప్పుడే ఫాంలోకి వస్తున్న హీరోయిన్లలో వర్ష బొల్లమ్మ ఒకరు. ఇప్పటికే యూత్ లో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. చూసి చూడంగానే, జాను, మిడిల్ క్లాస్ మెలోడిస్, పుష్పక విమానం, స్టాండప్ రాహుల్, స్వాతిముత్యం చిత్రాల్లో నటించి మెప్పించింది.దళపతి విజయ్ హీరోగా నటించిన విజిల్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల భామ వర్ష బొల్లమ్మ, ఆతర్వాత 96 తో మెప్పించింది.తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడిప్పుడే ఫాంలోకి వస్తున్న హీరోయిన్లలో వర్ష బొల్లమ్మ ఒకరు. ఇప్పటికే యూత్ లో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది.

# 'మహారాజ' ఆ ట్విస్ట్‌కు 'దిమ్మతిరిగి మబ్బులు మెరిసిపోతాయి'..

విజయ్ సేతుపతి హీరోగా నటించిన 'మహారాజ' మరో 'సర్పయాగం'అని ప్రముఖ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ అన్నారు.కొత్త సినిమాలను విశ్లేషిస్తూ అందులోని అంశాలపై అభిప్రాయాన్ని 'పరుచూరి పలుకులు' పేరుతో యూట్యూబ్ ఛానల్ వేదికగా పంచుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా 'మహారాజ' గురించి మాట్లాడారు.''ఈ సినిమాని నేను చూశా. మంచి ఫీల్‌గుడ్ మూవీ. నా మనసుకి మరో 'సర్పయాగం'లా అనిపించింది. పూర్తిగా అదేనని చెప్పలేను కానీ, స్క్రీన్‌ప్లే, పాత్రలన్నింటికీ దగ్గర పోలికలున్నాయి. సాధారణంగా సస్పెన్స్, సెంటిమెంట్ ఒక ఒరలో ఇమడవు. ఇది స్క్రీన్‌ప్లే సిద్ధాంతం. కానీ, ఈ చిత్రంలో సస్పెన్స్‌ని భాగాలుగా విడదీసి మధ్యలో సెంటిమెంట్‌ని తీసుకొచ్చి నిథిలన్ స్వామినాథన్ చాలా అద్భుతంగా తెరకెక్కించారు. విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించగా, అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో మరో ముఖ్యమైన వ్యక్తి భారతీరాజా. ఆయన్ని తెరమీద చూడగానే నమస్కారం పెట్టుకున్నా. ఎందుకంటే ఆయనతో అద్భుతమైన సినిమా ప్లాన్ చేసి చేయలేకపోయాం. సాధారణంగా ఆ రోజుల్లో ఎవరైనా సరే ఆయన ఇంటికెళ్లి కథ చెప్పాలి. కానీ, ఆయనే మా ఇంటికొచ్చి కథ విని 'చేద్దాం' అన్నారు. మా దురదృష్టం ఆ సినిమా ఆగిపోయింది. ఈ సినిమాలో ఆయన్ని చూడగానే కళ్లు, హృదయం బరువెక్కాయి. ఈ సినిమాని రూ.20 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తే దాదాపు రూ.100 కోట్లు వసూళ్లు చేయడం విశేషం''''మహారాజ', మేము తీసిన 'సర్పయాగం' రెండు సినిమాల కథల సారాంశం ఒకటే. ఆ సినిమాలో శోభన్‌బాబు పాత్ర, విజయ్ సేతుపతి పాత్ర ఒకేలా ఉంటాయి. భార్య, కూతురి చావులకు కారణమైన వారిని చంపడం. ఇక్కడే దర్శకుడు కథా కథన చాతుర్యం తెలివిగా చూపించాడు. ఈ కథను సినిమా తీసిన నిర్మాత, దర్శకుల ధైర్యాన్ని మెచ్చుకోవాల్సిందే. ఎందుకంటే ప్రస్తుతం చట్టాల్లో ఉండే లోపాల్ని సవరించడానికి, చట్టం పరిధిని దాటి ప్రవర్తించిన ఒక సగటు వ్యక్తి కథ ఇది. ఏ అంశాన్ని ఎప్పుడు చెప్తున్నాడో చెప్పకుండా మనల్ని భ్రమకు గురి చేస్తూ కథనాన్ని తీసుకెళ్లారు. విలన్ భార్య పాత్ర బాగా డిజైన్ చేశారు. అయితే ఇక్కడ దర్శకుడు సర్పయాగానికి కాస్త భిన్నంగా, జరిగిన అన్యాయం తన కూతురికి కాదు ప్రతినాయకుడి కూతురికి అన్న ట్విస్ట్‌కి 'దిమ్మతిరిగి మబ్బులు మెరిసిపోతాయి'. 'కూతురు కానీ కూతురు కోసం హీరో ఇంత చేశాడా అనేదే ఈ సినిమాకి కొత్త పాయింట్'. ఈ సన్నివేశాలను చిత్రీకరించడానికి రచయితలు జాగ్రత్త పడ్డారు. ప్రతి సినిమాకి ట్విస్ట్‌లు, సంఘర్షణలు అవసరం. 'ప్రపంచంలో నేరం చేసినవాడు శిక్ష అనుభవించాల్సిందే' అనే నిజానికి ప్రేక్షకులందరూ కనెక్ట్ అయ్యారు. అందుకు ఈ సినిమాకి వచ్చిన కలెక్షన్లే నిదర్శనం''

**ఈ సినిమా ఆయన కోసం మాత్రమే చూడాలి..**

''చివరిగా విజయ్ సేతుపతి కోసమే ఈ సినిమా చూడాలి. ఎందుకంటే.. ఇంత క్లిష్టతరమైన విషయాన్ని సినిమా మొత్తం తన భుజాల పై మోసి అద్భుతమైన నటుడిగా మళ్లీ నిరూపించుకున్నారు. ఈ చిత్రాన్ని ఇంత మంది ఆదరించారంటే ఆయన నటనతో ప్రేక్షకుల్ని నిజంగా మెప్పించారు. ఈ సినిమాలో నటించిన ప్రతీ ఒక్కరూ ప్రజల్లోకి వెళ్లిపోయి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నందుకు అభినందనలు. ఇంకా ఎవరైనా ఈ చిత్రాన్ని చూడకపోతే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. వెంటనే చూడండి'' అంటూ చెప్పుకొచ్చారు.

